# హెచ్‌సీఏ స్కామ్‌లో మరొకరు అరెస్ట్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దేవరాజ్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం మహారాష్ట్రలోని పుణెలో దేవరాజును అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని హైదరాబాద్ తీసుకువచ్చి.. మల్కాజ్‌గిరి కోర్టులో హాజరుపరిచారు. అయితే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై కేసు నమోదైన.. దాదాపు 17 రోజుల అనంతరం సీఐడీ పోలీసులకు దేవరాజు చిక్కారు. ఈ 17 రోజుల్లో దాదాపు 7 రాష్ట్రాల్లో దేవరాజు పర్యటించినట్లు ఈ సందర్భంగా పోలీసులు గుర్తించారు. అయితే దేవరాజును గాలించేందుకు 6 ప్రత్యేక బృందాలను సీఐడీ అధికారులు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో కుంభకోణం వెలుగులోకి రాగానే.. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ సమాచారంతో సీఐడీ నుంచి దేవరాజు తప్పించుకున్న విషయం విదితమే. దీంతో ఆయనను పట్టుకునేందుకు సీఐడీ బృందాలు.. ఈ 17 రోజుల్లో 7 రాష్ట్రాలు తిరిగాయి. చివరకు పుణెలో దేవరాజును అదుపులోకి తీసుకున్నారు. సీఐడీ అధికారులు దాదాపు 36 గంటల పాటు నిర్విరామంగా పని చేసి.. పుణెలో దేవరాజును అరెస్ట్ చేశారు. సీఐడీ నుంచి దేవరాజు తప్పించుకున్న తర్వాత.. హైదరాబాద్, భద్రాచలం, కాకినాడ, వైజాగ్, తిరుపతి, నెల్లూరు, చెన్నై, కాంచీపురం, బెంగళూరు, గోవా, పుణె, ఊటీ, యానాం తదితర ప్రదేశాల్లో దేవరాజు పర్యటించినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఇతర రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో




సీఐడీ అధికారులు దేవరాజును పట్టుకున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కుంభకోణంలో దేవరాజు ఏ2గా ఉన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో భారీగా అవకతవకలు జరిగినట్లు సీఐడీ పోలీసులు గుర్తించారు. అందులోభాగంగా హెచ్‌సీఐ అధ్యక్షుడితోపాటు మరో ఐదుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో వారిని అరెస్ట్ చేశారు. అయితే సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయనున్నారంటూ హెచ్‌సీఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్‌కు ముందుస్తుగా ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి సమాచారం అందించారు. దీంతో దేవరాజ్ పరారయ్యారు. దీంతో ఐదుగురిని మాత్రమే సీఐడీ అరెస్ట్ చేసింది. దేవరాజ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మరోవైపు.. దేవరాజ్ పరారయ్యేందుకు సహకరించిన ఉప్పల్ సీఐపై పోలీస్ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తుంది

## కేటీఆర్

- ❑ రేవంత్ డిగ్రీ సర్టిఫికెట్‌పై సందేహాలు వ్యక్తం చేసిన కేటీఆర్
- ❑ సోనియా గాంధీ లేఖను 'ఆస్కార్ అవార్డు'గా చెప్పుకుంటున్న సీఎంపై వ్యంగ్య ప్రహాసనం
- ❑ బీసీ రిజర్వేషన్ల అంశంపై కూడా రేవంత్ స్పందన తగినదికాదన్న విమర్శ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** బీసీ రిజర్వేషన్ అంశంతోపాటు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ లేఖ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించిన తీరుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. సోనియాగాంధీ రాసిన లేఖలో ఏముందో సీఎం రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. కనీసం లేఖ చదివే తెలివి సైతం ఆయనకు లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి తనకుందంటున్న డిగ్రీ సర్టిఫికేట్.. దొంగ డిగ్రీనేమో అంటూ ఈ సందర్భంగా కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ రాసిన లేఖలో ఏముందో తెలియకుండానే సీఎం రేవంత్ మురిసిపోయాడంటూ ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ ఉత్తరం రాశారని చెబుతున్నాడన్నారు. కానీ చదువు రాక సీఎం రేవంత్ రెడ్డి పరవశించి పోతున్నాడని చెప్పారు.

అయితే రేవంత్ రెడ్డి కార్యక్రమానికి రాలేక పోతున్నానని మాత్రమే సోనియా గాంధీ రాసిన లేఖలో స్పష్టం చేశారని కేటీఆర్ వివరించారు. అంతేకానీ.. సదరు లేఖలో ఒక్క మాట కూడా ప్రశంస లేదని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాలేనన్న సోనియా గాంధీ మాటలే తనకు ఆస్కార్, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులంటూ సీఎం రేవంత్ చెప్పుకొంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని



చూస్తే జాలేస్తుందన్నారు. తెలంగాణలో కుల గణన అంశంపై జులై 24వ తేదీ అంటే.. గురువారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ నూతన కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ, లోక్ సభ ఎంపీలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలంతా హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి ఆ పార్టీ అగ్రనేత, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్మన్ సోనియా గాంధీ హాజరు కాలేదు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ ప్రత్యేకంగా లేఖ రాశారు. తనకు పార్టీ అగ్రనేత సోనియాగాంధీ స్వయంగా లేఖ రాయడంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ లేఖ తనకు నోబెల్ అవార్డుతో సమానమన్నారు. అలాగే ఈ లేఖ ఆస్కార్ అవార్డుగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైవిధంగా స్పందించారు.




నవభూమి
హైదరాబాద్
26 జులై,2025 శనివారం|పేజిలు:10
www.epaper.navabhoomi.in


# అంగన్వాడి కేంద్రాలను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి


- ❑ సీఎం ఆదేశాల మేరకు అధికారులకు సూచనలు
- ❑ వర్షాకాలంలో భద్రతకు ప్రాధాన్యం, పైకప్పులు ఊడే భవనాలకు తక్షణ పరిష్కారం
- ❑ విష పురుగుల నుండి రక్షణకు రాత్రి పూట ప్రత్యేక చర్యలు
- ❑ సిబ్బంది నిర్లక్ష్యంపై కఠిన చర్యలు, హాజరు శాతం పెంచాలని ఆదేశం
- ❑ నవంబర్ 19లోపు భవనాల నిర్మాణం పూర్తి చేయండిఏ వేయి కొత్త కేంద్రాల ప్రారంభ లక్ష్యం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** వర్షాకాలం కాబట్టి సీజనల్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి వర్షంలో నానడం వల్ల అంగన్వాడి భవనాలలో పెచ్చులు ఊడే ప్రమాదం ఉంది అటువంటి భవనాలను గుర్తించి తక్షణం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేని చోట ప్రైవేట్ భవనాలోకి మార్చాలి రాత్రి వేళల్లో తేళ్ళు, జె ర్రీలు వంటి విష పురుగులు అంగన్వాడి కేంద్రాల్లోకి వచ్చే ప్రమాదముంది కొంతమంది సిబ్బందిని లక్షణం వల్ల కొన్నిచోట్ల చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు కఠిన చర్యలు తీసుకుంటాము మన ఇంటిని ఏ రకంగా శు భ్రపరచుకుంటామో అదే రకంగా అంగన్వాడి కేంద్రాలలో శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలి అంగన్వాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి జిల్లా అధికారులు అంగన్వాడి కేంద్రాలను విధిగా సందర్శించాలి అంగన్వాడీల్లో హాజరు శాతాన్ని పెంచాలి నవంబర్ 19 లోపు నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా మీ అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి దేశంలో అంగన్వాడి సేవలను ప్రవేశపెట్టిన ఇందిరా గాంధీ జయంతి నవంబర్ 19 అదే రోజు వేయి నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభించుకునే విధంగా నిర్మాణాలను పూర్తి చేయండి నిధులు సరిపోకపోతే అదనపల్లి మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఫీడింగ్, టీచింగ్, అటెండెన్స్ మీద యంత్రాంగమంతా సృష్టి సారించాలి

# బాలానగర్‌లో గంజాయి విక్రేత అరెస్ట్

- ❑ 100 గ్రాముల గంజాయి స్వాధీనం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 25:** సైబరాబాద్ పోలీసులు గంజాయి, ఇతర నిషేధిత పదార్థాల సరఫరా, విక్రయాలు, వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా, బాలానగర్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మేడ్చల్ ఎస్ఓటీ సిబ్బంది, బాలానగర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 100 గ్రాముల (22 ప్యాకెట్లు) గంజాయి, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం...సనత్‌నగర్ ఎస్ఆర్‌టీ నివాసి కట్ట నరేష్ (27), వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. తేలికగా ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో నరేష్ కొంతకాలం క్రితం గంజాయి స్మగ్లింగ్‌ను ప్రారంభించాడు. ఈ క్రమంలో,



గురువారం రాత్రి బాలానగర్ ప్రాంతంలోని వెళవేట్ బార్ వద్ద గంజాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా, పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితుడిని తదుపరి దర్యాప్తు నిమిత్తం బాలానగర్ పోలీసులకు అప్పగించినట్లు సీఐ నర్సింహా రాజు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై తమ చర్యలు కొనసాగుతాయని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఇన్వెస్టిచర్ సెర్మోనీ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్-నవభూమి:** ఇన్వెస్టిచర్ సెర్మోనీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, నియామక పత్రాలను అందించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ ఆధునిక విధానంలో బోధన చేపడుతూ విద్యారంగంలో రానిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు బాల్యం నుండే చదువుతో పాటు ఆటపాటలు,సోషల్ సర్వీస్,సంస్కృతిక కార్యక్రమాలతో పాటు నాయకత్వ భోదనలు అవసరమని అన్నారు.అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ ప్రతిభగల పౌరులుగా ఎదుగుతారని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరెస్పాండెంట్ బ్రదర్ జోసెఫ్ పసల, లుకాస్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 3 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకి నూతన పాలకవర్గాలను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 25:** 1. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, కాటారం, భూపాలపల్లి జిల్లా,2. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, కమాన్ పూర్, పెద్దపల్లి జిల్లా,3. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, మంథని, పెద్దపల్లి జిల్లా మరో మూడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లను నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీంతో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 167 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైనా పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియచేశారు

# భారీ వర్షాలు.. జనం బెంబేలు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, జూలై 25 :** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో.. హైదరాబాద్‌తోపాటు నగర శివారు ప్రాంతాల్లో గత రెండ్రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వర్షాల కారణంగా ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మరో రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక వర్షం.. కొంత సేపు ముసురులా.. మరికొంత సేపు భారీగా కురవడంతో పలు కాలనీలు నీట మునిగాయి. అలాగే రహదారులపైకి సైతం భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో నగరపాలక సంస్థ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రేటర్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆ నీరు సక్రమంగా వెళ్లే డ్రైనేజ్ మార్గం లేక పోవడంతో.. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక హైటెక్ సిటీ, ఎంజే మార్కెట్, మాదాపూర్, ఉప్పల్, కుషాయిగూడ, ముషీరాబాద్, అమీర్‌పేట్, చాదర్‌ఘాట్, మలక్‌పేట, దిల్‌షుఖ్‌నగర్, కొత్తపేట్, ఎల్బీ నగర్, హయత్ నగర్, సరూర్ నగర్, కోఠి, అబిడ్స్, బేగంబజార్, పాతబస్తీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది.

# చిల్కానగర్ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు: కార్పొరేటర్ బన్నాల

## ■ ఆలయాల వద్ద సౌకర్యాలకు 20 లక్షల నిధులు మంజూరు



**ఉప్పల్-నవభూమి:** చిలుక నగర్ డివిజన్ లో ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లన్నీ సిద్ధం చేయాలని చిల్కానగర్ డివిజన్లోని మరల మైసమ్మ, పోచమ్మ, మరియు మజ్జి గౌరమ్మ ఆలయాల తో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయాల పరిసర ప్రాంతాలకు 20 లక్షల నిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరు చేయించినట్టు తెలిపారు.జిహెచ్ఎంసి అన్ని శాఖల అధికారులను చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆదేశించారు.శుక్రవారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఉత్సవాలు జరిగే ఆలయాలను కార్పొరేటర్ బన్నాల గీత.సందర్శించారు. వర్షాకాల నేపథ్యంలో ఆలయాల వద్ద పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి వేళలో భక్తులకు ఇబ్బంది కలగకుండా వీధి దీపాలు, వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుడికి వచ్చే దారిలో రహదారులన్నీ గుంతలు లేకుండా మరమ్మత్తు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కోరారు.బోనాలు ఉత్సవాలను అత్యంత వైభవంగా శాంతియుతంగా జరుపుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారుల సైతం కోరారు. బోనాల ఉత్సవాలను చిల్కానగర్ తలమానికంగా నిలిచేలా నిర్వహిస్తామని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు,ప్రతి ఆలయం వద్ద పాత హోల్స్ ని ప్యాచ్ వర్క్ చేయించడం జరిగిందని, పారిశుధ్యం మంచినీటి, జిహెచ్ఎంసి లైట్స్,విద్యుత్ డిపార్ట్మెంట్ల వారితో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.శుక్రవారం పలు విభాగాల అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పలు ఆలయాలను సందర్శించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్,ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,శానిటేషన్ డిపార్ట్మెంట్ డిఈ చందన, ఎలక్ట్రిసిటీ సిబ్బంది రాము, వాటర్ వర్క్స్ సిబ్బంది శేఖర్, పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు అలయ్ బలయ్ సన్మాన సభ

## ■ అతిథులకు మాధవరం కాంతారావు ఆహ్వానం
## ■ 26న ఘనంగా మల్లారెడ్డి గార్డెన్స్‌లో సభ





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 25:** వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిన నేత, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు ఘనంగా సన్మానం (అలయ్ బలయ్) నిర్వహించనున్నట్టు మాధవరం కాంతారావు మిత్ర మండలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 26న శనివారం ఉదయం 10 గంటలకు బోయిన్‌పల్లి మల్లారెడ్డి గార్డెన్స్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సభాస్థలాన్ని స్వయంగా పరిశీలించిన మాధవరం కాంతారావు అనంతరం కమిటీ సభ్యులతో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేసే అవకాశం ఉంది. తెలంగాణ సాంస్కృతిక బొమ్మలా అలయ్ బలయ్ సన్మాన కార్యక్రమం వైభవంగా జరగనుందని, కులం, మతం, రాజకీయపార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాధవరం కాంతారావు మిత్ర మండలి పిలుపునిచ్చింది.

# ఎంఎల్ఏ ఆదేశాలకు జీహెచ్ఎంసీ పాలన లోబడి పనులు చేపట్టొద్దు

## ■ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 25 :** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు సంబంధించి జీహెచ్ఎంసీ తీసుకుంటున్న నిర్ణయాలపై స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకుస్థాపన శిలాఫలకాలు ఏర్పాటు చేసే స్థలం ఎంపిక విషయంలో తనకు సమాచారం లేకుండా నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానపర్చే చర్యగా ఆమె విమర్శించారు. ఎంఎల్ఏ ప్రోద్బలంతో పదవిలో లేని వ్యక్తుల సూచనల మేరకు అధికారులు పనిచేయడంపై ఆమె మండిపడ్డారు. ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తూ జరిగే ఇటువంటి చర్యలు ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని హెచ్చరించారు. పదే పదే ఆలస్యమవుతున్న అనుపమ బ్యాక్‌సైడ్ సిమెంట్ రోడ్ పనుల విషయాన్ని గుర్తుచేస్తూ... దాదాపు 10 నెలల క్రితమే మంజూరైన పనులను ఎంఎల్ఏ అడ్డుకున్న కారణంగా వర్షాలు వచ్చినపుడు రెండు




అడుగుల నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వెంటనే రోడ్ పనులను ప్రారంభించి ప్రజలకు ఊరట కల్పించాలని కోరారు. అలాగే వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ నుండి మాధవరం నగర్ కాలనీకి కొత్తగా నిర్మించిన కల్వర్ట్‌పై వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు

# హౌసింగ్ బోర్డు స్థలాల వేలం ఆపాలి

## ■ జనసేన పార్టీ నాయకులు ప్రేమ కుమార్




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి జూలై 25 :** హౌసింగ్ బోర్డు స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు ఇష్టారాజ్యంగా వేలం వేసి సొమ్ము చేసుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హెచ్చరించారు. పేదల సౌకర్యార్థం కేటాయించిన స్థలాలను వాణిజ్యపరంగా మార్చడం దారుణమని ఆయన మండిపడ్డారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రభుత్వం హౌసింగ్ బోర్డు ద్వారా ఎకరాల కొద్దీ భూమిని సేకరించి, అందులో దేవాలయాలు, పాఠశాలలు, ఆట స్థలాల కోసం 10 శాతం స్థలాన్ని కేటాయించిందని ప్రేమ కుమార్ గుర్తు చేశారు. ఈ డబ్ల్యూఎస్, ఎల్ఐజి, ఎంఐసి, హెచ్ఐజి కేటగిరీలలో ఇళ్లను నిర్మించి, ప్రజలకు అనుకూలమైన ధరలకు వాయిదాల పద్ధతిలో కేటాయించారని తెలిపారు. అయితే, ప్రస్తుతం హౌసింగ్ బోర్డు అధికారులు మిగిలిన స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు వేలం ద్వారా కమర్షియల్ చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది పేదల ఆశయానికి పూర్తి విరుద్ధమని అన్నారు. పాత పద్ధతిలోనే కేటాయించాలి హౌసింగ్ బోర్డులో మిగిలిన ఎకరాల స్థలాలను పాత పద్ధతిలోనే వివిధ కేటగిరీలలో, అన్ని సౌకర్యాలతో ఇళ్లను నిర్మించి, అనుకూలమైన ధరలకు ప్రజలకు కేటాయించాలని జనసేన తరపున హౌసింగ్ బోర్డు అధికారులను ప్రేమ కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన డబ్బును కొంత శాతం హౌసింగ్ బోర్డు కాలనీ అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని సూచించారు.

**ఆట స్థలాలు, ఫంక్షన్ హాళ్లపై ఆందోళన**

ఆసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డు కాలనీలో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి సరైన ఆట స్థలం లేదని ప్రేమ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కైతలాపూర్ గ్రౌండ్‌ను పిల్లలు ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని ఆయన కోరారు. అలాగే, పేద ప్రజల శుభకార్యాల కోసం కేటాయించిన ఫంక్షన్ హాల్‌ను కూడా వేలం వేయడానికి హౌసింగ్ బోర్డు అధికారులు ప్రయత్నిస్తున్నారని తమకు సమాచారం అందిందని ప్రేమ కుమార్ పేర్కొన్నారు. అటువంటి దారుణం జరిగితే తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఎంపీ వద్దిరాజు అపోలో ఆస్పత్రిలో కురసాలకు పరామర్శ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ అనారోగ్యానికి గురై హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలియగానే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, జెన్నాయికోడే జగన్మోహన్‌లతో కలిసి శుక్రవారం సాయంత్రం అపోలో ఆస్పత్రికి వెళ్లి సత్యనారాయణను పరామర్శించి, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కుమారుడు కన్నబాబును అడిగి తెలుసుకున్నారు,మరింత మెరుగైన వైద్య సాయం అందించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,కాపు ప్రముఖులు బీజేపి సీనియర్ నాయకులు మారిశెట్టి రాఘవయ్య ఉన్నారు

# టెండర్లు పిలిచి వర్క్ మొదలు పెట్టాలి:బీఆర్ఎస్ నేతల వినతి



**ఉప్పల్-నవభూమి:** జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీర్ ( నిర్వహణ)ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో మంజూరు ఐన వాటికి టెండర్లు పిలిచి వర్క్ మొదలు పెట్టాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సహదేవ్ రత్నాకర్ వెంటనే టెండర్ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్,గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దాసోజు శ్రవణ్.- రేవంత్ కన్నా ఎన్నో రెట్లు విద్యావంతుడు, ఎందరో లక్షల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత అయనది: ఎమ్మెల్యే వివేక్

**కుత్బుల్లాపూర్ - జూలై 25 (నవభూమి ప్రతినిధి)** దాసోజు శ్రవణ్ తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్, మంత్రి వాకిటి శ్రీహరిని రేవంత్ అవమానించారు. వాళ్ళు అందరూ కష్టపడిరాజకీయాల్లో పైకి వచ్చారు. రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదు. అధికారమదంతో చేసిన వ్యాఖ్యలను రేవంత్ వెనక్కు తీసుకుని ఆముగ్గురికి క్షమాపణ చెప్పాలి. కెపి. వివేకానంద్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే డిమాండ్ చేశారు .

# కుత్బుల్లాపూర్ ప్రజారోగ్యాలను కాపాడుతాం

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి బిఆర్ఎస్ నాయకులు- గాజుల రామారం డివిజన్ గాజుల రామారం ప్రాంతానికి చెందిన మహమ్మద్ అమీరుద్దీన్ తండ్రి మహమ్మద్ బషీరుద్దీన్ (57), 132 - జీడిమెట్ల డివిజన్ న్యూ వివేకానంద నగర్ కి చెందిన లక్ష్మమ్మ కేరాఫ్ నాగరాజు (72) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మక్సూద్ అలీ, ప్రవీణ్ ల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మహమ్మద్ అమీరుద్దీన్ కు 2,25,000/- రూపాయలు, లక్ష్మమ్మ కు 2,00,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఈరోజు చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్నివినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, యేసు, కుంట వేణు, చిన్నా, నవీన్, శివ నాయక్, ప్రసాద్, బి. రాధా భాయ్, డి. దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి వినతి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** చేనేత సంఘాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు ఉమ్మడి నల్గొండ మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన సంఘాల నేతలు... శుక్రవారం హైదరాబాదులోని నివాసంలో రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసి పలు సమస్యలను విన్నవించారు... వాటిలో ముఖ్యంగా ప్రతి చేనేత మగ్గానికి ఉన్న జియో ట్యాగ్ అనుబంధ కార్మికులను మొత్తం ముగ్గురు ఉండేలా చూడాలని(గతంలో జియో ట్యాగ్ అనుబంధ కార్మికులు ముగ్గురు ఉండేవారు ప్రస్తుతం ఇద్దరికీ కుదించారు)... 350 సంఘాలకు సంబంధించిన 50 కోట్ల రుణాలను మాఫీ చేసి కొత్తగా మళ్లీ రుణాలను మంజూరు చేయాలని, చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.. తన రాజకీయ ప్రస్థానమే చేనేత సంఘాల సమస్యల పరిష్కారంతో మొదలైందని గుర్తు చేస్తూ... తప్పకుండా జియో టాగ్ అనుబంధ కార్మికుల పెంపు, రుణమాఫీ కొత్త రుణాల మంజూరు, చేనేత సంఘాలకు ఎన్నికల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసిన వారిలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన సిరిపురం, చౌటుప్పల్, మోత్కూరు, మునుగోడు, పలివెల, పుట్టపాక, సొసైటీ సభ్యులతో పాటు మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సొసైటీ సభ్యులు ఉన్నారు.

## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ల పంపిణీ

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని గ్రౌండ్‌లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది,అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పాలిష్ తోషితం ఇచ్చిన తక్కువే అని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మినగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, సానిటేషన్ సిబ్బంది,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సీసీ రోడ్డును ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ మా మెయిన్ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించి వినతిపత్రం అందజేశారు .అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించి . ఈరోజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు శామీర్ పెట్, జి . మల్లేష్, జి . శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె .రాకేష్, అంజయ్య గౌడ్, ప్రభాకర్, నవీన్, వంశీ కృష్ణ, ఎండి తారే, రాజేష్ పాల్గొన్నారు.

## నేడు హకీంపేటలో ఫుడ్ ఫెస్టివల్

### తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి



**శామీర్‌పేట, జులై 25 (నవభూమి ప్రతినిధి) :** తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని హకింపేట్ డిపో వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యక్రమంలో భాగముగా మున్సిపాలిటీ, మెప్మా సంయుక్తంగా ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తూంకుంట మున్సిపల్ కమీషనర్ ఎం.ఎన్.ఆర్.జ్యోతి తెలిపారు. శనివారము ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. తూంకుంట పురపాలక ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ జ్యోతి కోరారు.

## హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ హెచ్ఎండిఎ

# ప్రణాళికాచర్యల అధ్యయనం: జెడిఎప్రతినిధి బృందం

- హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ హెచ్ఎండిఏ ప్రణాళికా చర్యలను అధ్యయనం చేయడానికి జైపూర్ డెవలప్‌మెంట్ అథారిటీ జెడిఎప్రతినిధి బృందం సందర్శన

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** జైపూర్ డెవలప్‌మెంట్ అథారిటీ జెడిఎ నుండి కమిషనర్ ఆనంది, ఐఏఎస్ నేతృత్వంలో ప్రతినిధి బృందం 2025 జూలై 25న హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ హెచ్ఎండిఏ కార్యాలయాన్ని సందర్శించింది. ఈ బృందంలో ప్లానింగ్ డైరెక్టర్ శ్రీమతి ప్రీతి గుప్తా, అదనపు చీఫ్ టౌన్ ప్లానర్ అంకుర్ దధీచ్, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ రుషికేష్ కొల్టే పాల్గొన్నారు. ఈ సందర్శన ఉద్దేశ్యం హెచ్ఎండిఏ ప్రణాళికా కార్యక్రమాలు మెట్రోపాలిటన్ అభివృద్ధిలో అనుసరిస్తున్న ఉత్తమ ఆచారాలను అధ్యయనం చేయడం. ఈ ప్రతినిధి బృందాన్ని అమీరుపేటలోని హెచ్ఎండిఏప్రధాన కార్యాలయంలో మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్ ఇతర సీనియర్ అధికారులు ఆతిథ్యంతో స్వాగతించారు. ఈ సందర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ హెచ్ఎండిఏఅభివృద్ధి పై సమగ్ర సమీక్షా ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుత మాస్టర్ ప్లాన్లు, రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్లు, ల్యాండ్ పూలింగ్ పథకాలు, లిలిహైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం %-% 2050లిలి కోసం రూపొందించిన సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను వివరించారు. ఇందులో లిలికాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్, ఆర్థికాభివృద్ధి ప్రణాళిక బ్లూ-గ్రీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్‌లిలి లను ఏకీకృతంగా కలిపినది. జి ఐ ఎస్‌ఆధారిత



బేస్ మ్యాప్ ద్వారా మొత్తం మెట్రోపాలిటన్ ప్రాంతానికి ఆధారభూతంగా పని చేస్తున్నదని తెలిపారు. అదనంగా, తెలంగాణ యొక్క ముఖ్యమైన పట్టణ ప్రాంతం కోసం లిలి3%ఙ% డిజిటల్ ట్విన్‌లిలి అభివృద్ధి చేస్తుండటం, అలాగే కొత్త లిలికాంప్రెహెన్సివ్ బిల్డింగ్ రెగ్యులేషన్స్‌లిలి రూపకల్పనలో ఉన్నట్లు తెలియజేశారు.

ఇలాంటి పరస్పర సంస్థల మధ్య పరస్పర విజ్ఞాన మార్పిడి, విజయవంతమైన నమూనాలను అనుసరించడం, ప్రజలకే కేంద్రంగా ఉన్న పట్టణ పాలనను ముందుకు తీసుకెళ్లడంలో ఎంతో ప్రయోజనం ఉంటుందని సర్ఫరాజ్ అహ్మద్ వివరించారు. జెడిఎ ప్రతినిధి బృందం హెచ్ఎండిఏ యొక్క దూరదృష్టి ప్రణాళిక మరియు సాంకేతిక చర్యలను మెచ్చుకొని, అందించిన వివరాలపై కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో హెచ్ఎండిఏ సభ్యుడు (ప్లానర్) ఎస్. దేవేందర్ రెడ్డి, ప్లానింగ్ డైరెక్టర్లు కె. విద్యాధర్ ఎం. రాజేంద్ర ప్రసాద నాయక్ తో పాటు పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్ర మున్నూరు కాపులందరినీ సంఘటితం చేస్తా

- తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తమరావు
- శామీర్‌పేట శ్రీ కట్ట మైసమ్మ వద్ద పుటం పురుషోత్తం రావుకు ఘన స్వాగతం

**శామీర్‌పేట, జులై 25 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట : రాష్ట్రంలోని మున్నూరు కాపులందరినీ సంఘటితం చేయడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం రావు అన్నారు. శుక్రవారం చలో వేములవాడ కార్యక్రమంలో భాగంగా నగరం నుంచి పెద్ద ఎత్తున ర్యాలీతో శామీర్‌పేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కట్ట మైసమ్మ వద్ద అమ్మవారి దర్శనం అనంతరం శామీర్‌పేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చట్లపల్లి నర్సింగ్ రావు పటేల్ ఆధ్వర్యంలో పుటం పురుషోత్తం రావుకు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆత్మగౌరవ బాహుట ఎగురవేయడానికి ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. మున్నూరు కాపులందరినీ సంఘటితం చేసి ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయకులతో కలుపుకుంటూ ర్యాలీ వేములవాడ చేరుకుంటుందని చెప్పారు.



వేములవాడలోని రాజరాజేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పిస్తామని పేర్కొన్నారు. చలో వేములవాడకు అనూహ్య స్పందన లభించిందని, సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్ పటేల్, శామీర్‌పేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చట్లపల్లి నర్సింగ్ రావు పటేల్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ, మున్నూరు కాపు యువ నాయకుడు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్ది పెంటన్న, మహిళా నాయకురాలు శివరంజని, వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్, అపెక్స్ కమిటీ మెంబర్ మీసాల చంద్రన్న, వేల్పుల శ్రీనివాస్ పటేల్, తోట లక్ష్మణ్, కార్తీక్, సుధాకర్, రమేష్, చంద్రశేఖర్, మధు, క్యాతం రవి, వి. నరసింహారావు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సుతారిగూడలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు

**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుతారిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు నర్సం నాగమణి, హరిబాబుకు మంజూరైన ఇద్దరమ్మా ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఈ సందర్భంగామున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ సాయిపేట శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇదేవిధంగా సుతారిగూడలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శనని అందించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కమలాకర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్ ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ చింతల భాస్కర్, మాజీ వార్డు సభ్యుడు చింతల ఆనంద్ ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు చింతల లావణ్య హరిబాబుహౌసింగ్ విభాగం ఏఈ కమలాకర్ వార్డు ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన, ఎస్వీఎస్ హైస్కూల్‌లో కార్యక్రమం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 25:** వర్షాకాలంలో దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం ఎంటమాలజీ విభాగం సూపర్వైజర్ డి. నరసింహులు నేతృత్వంలో సుభాష్ చంద్రబోస్ కాలనీలోని ఎస్వీఎస్ హై స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దోమ కాటుతో వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా వంటి వ్యాధుల గురించి వివరించారు. అలాగే ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, వంటి పద్ధతులు పాటించడం వంటి సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కే.రఘుకి ఘన సన్మానం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** తెలంగాణ విద్యుత్ నియంత్ర మండలి కమిషన్ సభ్యులు కే రఘు కి హైదరాబాదులోని విద్యుత్ భవన్ వారి కార్యాలయంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది తధాంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతతూ తెలంగాణ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతులకు పరిశ్రమలకు అనేక సంక్షేమ కార్యక్రమాలకు నిరంతరాయంగా ఆటంకం లేకుండా నాణ్యమైనవిద్యుత్ సరఫరా చేయాలని కోరారు విద్యుత్ కమిషన్ సభ్యులు గా కే రఘు ని నియమించినందుకు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి , ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ బట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ జనరల్ విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పి ధర్మరాజు, సంస్థ అధికార ప్రతినిధి శివాజీ గౌడ్, మేకల శ్రీహరి, మెట్టు మధు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చెట్లు నాటిన కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్- జూలై 25:(నవభూమి ప్రతినిధి):** నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో మహదేవ పురం కాలనీలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరితో చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్,అంజిబాబు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఒక ప్లాటుకు రెండు మొక్కలు బాగానాటి రాబోయే తరానికి మంచి వాతావరణాన్ని అందిద్దాం మొక్కలు నాటుదాం చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడు దామన్నారు





# ఆలయ నమూనాల పోటీల్లో ఆర్కిటెక్చర్ విద్యార్థుల అద్భుత ప్రతిభ







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 25** ఆధ్వర్యంలో సప్తసింధు-2025 పేరిట హైదరాబాద్ టి-హబ్‌లో బుధవారం కళాశాల విద్యార్థులకు నిర్వహించిన "ఆలయ నమూనాల రూపకల్పన పోటీలు - ప్రదర్శన" కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న బృహత్ ద్విసహస్రావధాని పద్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ ప్రసంగిస్తూ మన భారతీయ దేవాలయాలు, వాటిలోని శిల్పసంపద ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోందని పేర్కొన్నారు. భారతీయుల సంస్కృతి, సంప్రదాయం, జీవితానికి ఆటపట్టు దేవాలయమేనని, ఆధ్యాత్మికత్వం లేకుండా భారతీయ విద్యలేవీ లేవని స్పష్టంచేశారు. ఇంత విశేషమైన, విలక్షణమైన కార్యక్రమంలో యువతకు భాగస్వామ్యం కల్పించడం గొప్ప పని అని కొనియాడారు. "సప్తసింధు" ఆలయ నమూనాల రూపకల్పన పోటీలలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థి బృందాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి సంస్థ సలహాదారు డాక్టర్ ఎస్ సుందరరాజన్, మంథా అసోసియేట్స్ ఎండీ శ్రీ రమేశ్ మంథా, సమతామూర్తి (ముచ్చింతల్) రామానుజుల విగ్రహ ప్రధాన స్థపతి శ్రీ డిఎన్‌వి ప్రసాద్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. క్రింద తెలిపిన నమూనాలు మొదటి 3 బహుమతులను గెల్చుకున్నాయి.

కర్ణాటక రాష్ట్రం శృంగేరిలోని శ్రీ విద్యాశంకర ఆలయం నమూనాను రూపొందించిన జోగినపల్లి భాస్కర్ రావు ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థి బృందం మొదటి బహుమతిగా రూ.50 వేలు గెల్చుకుంది.

గుజరాత్ రాష్ట్రం మొతేరాలోని సూర్యదేవాలయం నమూనాను తయారు చేసిన శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థి బృందం రెండవ బహుమతిగా రూ.30 వేలు గెల్చుకుంది.

తెలంగాణ రాష్ట్రంలోని సుప్రసిద్ధ రామప్ప ఆలయ నమూనాను ప్రదర్శించిన హైదరాబాద్ విద్యార్థి బృందం మూడవ బహుమతిగా రూ.20 వేలు గెల్చుకుంది. బహుమతి ప్రదానం సందర్భంగా స్థపతి డిఎన్‌వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీల్లో బహుమతులు పొందినవారు మాత్రమే గాక ఇందులో పాల్గొన్న విద్యార్థులందరూ విజేతలేనంటూ అందరినీ అభినందించారు. కేవలం కొలమానాల మేరకు విజేతలను నిర్ణయించడం జరిగింది తప్ప నిజానికి ఆలయ నమునాల రూపకల్పనలో విద్యార్థులంతా అద్భుతమైన ప్రతిభను కనబరిచారని మెచ్చుకున్నారు. ఈ పోటీల్లో పాల్గొనడమే విద్యార్థులందరి విజయమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుందరరాజన్ స్థపతి, శ్రీ రమేశ్ మంథాల ప్రత్యేకతలను సభకు తెలిపారు. సప్తసింధు-2025లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ బీసీ కమిషన్ పూర్వ ఛైర్మన్ వకుళాభరణం మోహన్ రావు తమ ప్రసంగంలో పురాతన భారతీయ ఆలయ వైభవాన్ని, శిల్పకళా సంపదను టీ-హబ్‌కు తీసుకువచ్చారని ప్రశంసించారు. దేవాలయాల ద్వారా నాటి శిల్పులు ప్రదర్శించిన కళా నైపుణ్యాన్ని, భారతీయ కళలు, శాస్త్రాల విశిష్టతను తెలియజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఆర్కిటెక్చర్ విద్యార్థులను అభినందించారు.

ఆలయాల పునద్ధరణ ఉద్యమకారిణి, విశ్వ హిందూ రక్షా పరిషత్ జాతీయ మహిళా అధ్యక్షురాలు యమునా పాఠక్ మాట్లాడుతూ అద్భుతమైన కట్టడాలతో విలసిల్లుతున్న మన భాగ్యనగర (హైదరాబాద్) చరిత్రను కేవలం 400 సంవత్సరాలకు పరిమితం చెయ్యడం సరి కాదని, ఈ నగరానికి వేల ఏళ్ళ ఘన చరిత్ర ఉన్నదని, అందుకు నిదర్శనంగా ఎన్నో ఆనవాళ్ళు మనకు మిగిలి ఉన్నాయని చెప్పారు.

సామాజిక కార్యకర్త, పర్వతారోహకురాలు, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూర్ ప్రిన్సిపాల్ రేఖారావు మాట్లాడుతూ దేశంలో తాను సందర్శించిన పలు ఆలయాల ప్రత్యేకతలను, ప్రత్యేకించి జమ్ము-కశ్మీర్ ప్రాంతంలోని మందిరాల సాంకేతిక విశేషాలు, ప్రత్యేకతలను తెలియజేశారు. సోషల్ మీడియా కార్యకర్త సురేష్ కొచ్చాటిల్ ప్రసంగిస్తూ దేశంలోని వివిధ ఆలయాల సంప్రదాయాలు, ప్రత్యేకతలను వివరించారు. హైదరా అలీ, టిప్పు సుల్తాన్ హయాంలో జరిగిన ఆలయ విధ్వంసం, నేటి కాలంలో జరుగుతున్న ఆలయ భూముల కబ్జా గురించి అప్రమత్తం చేశారు. సప్తసింధు కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచకురాలు డాక్టర్ అనంతలక్ష్మి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ సునీతా రెడ్డి, వ్యాపారవేత్త-సామాజిక కార్యకర్త శ్రీ అష్నికాంత్ పాండే, కాలమిస్ట్-టీవీ ప్యానలిస్ట్ శ్రీ పేకేటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ ఆలయాల వైభవంపై చరిత్రకారుడు, రచయిత సురేంద్రనాథ్ బొప్పరాజు ప్రదర్శించిన స్లయిడ్ షో విశేషంగా ఆకట్టుకుంది. భారతీయ దేవాలయాల్లోని సాంకేతిక, కళా నైపుణ్యాలను ఆనాటి శిల్పుల ప్రజ్ఞను ఇందులో వివరించారు. సప్తసింధు కార్యక్రమాన్ని నిర్వహించిన డైరక్టర్ సంగీతా మిశ్రా మాట్లాడుతూ తమ సంస్థ విద్యార్థులు, మహిళలు, భారతీయ వారసత్వ సంపద - సంస్కృతి పరిరక్షణ కోసం పనిచేస్తున్నామన్నారు. ఆర్కిటెక్చర్ అంటే వంతెనలు, విమానాశ్రయాలు, భవనాలు వంటివాటిని నిర్మించడం మాత్రమే కాదని, భారతీయ నిర్మాణ రంగానికి వేల ఏళ్ళ చరిత్ర ఉందన్నారు. ఆ వైభవాన్ని ముందుకు తెచ్చేందుకే విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థులు రూపొందించిన ఈ ఆలయ నమూనాలను 10 రోజుల పాటు టీ-హబ్‌లో ప్రదర్శిస్తారని ఆమె తెలిపారు. సప్తసింధు-2025 నిర్వహణలో తమకు తోడుగా నిలిచిన బృహత్, నెక్స్ వేవ్, వర్మ ఫౌండేషన్ సంస్థలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# నా జోలికొస్తే అడ్డంగా నరికేస్తా

**ఓ వ్యక్తి వీరంగం**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ (జీహెచ్‌ఎంసీ)లోని టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపడుతున్నా.. మహానగరంలో అక్రమ నిర్మాణాలు మాత్రం భారీగా పెరిగిపోయాయి. వీటిపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జీహెచ్‌ఎంసీ అధికారులు రంగంలోకి దిగి.. అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతూ చర్యలు చేపడుతున్నారు. తాజాగా బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12లో ఒక వ్యక్తి రహదారిని అక్రమించి.. ప్రహారి గోడ నిర్మిస్తున్నట్లు సర్కిల్ 18లోని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో సదర సర్కిల్ అధికారులు.. ఆ ప్రాంతానికి చేరుకుని.. ఆ స్థలం కొలతలు తీసేందుకు ప్రయత్నించారు. ఆ క్రమంలో వారిని స్థలం యజమాని అడ్డుకున్నారు. అంతేకాదు.. టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై ఆ వ్యక్తి వీరంగం చేశాడు. కారులో నుంచి కత్తీ తీసి నరికేస్తానంటూ సిబ్బందిని బెదిరించాడు. దీంతో వారు ఫిలింనగర్ పోలీసులను ఆశ్రయించారు. దాంతో స్థలం యజమానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే టౌన్ ప్లానింగ్ అధికారులను కత్తితో బెదిరిస్తున్న వ్యక్తి తాలుక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

మరోవైపు రోజురోజుకు హైదరాబాద్ మహానగరం విస్తరిస్తుంది. దీంతో అక్రమ నిర్మాణాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. అందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు సైతం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది అక్రమ నిర్మాణదారులకు ఊతం ఇచ్చినట్లుగా ఉంటుంది. ఆ క్రమంలో వారు రెచ్చిపోతున్నారు. ఇంకోవైపు మూసీ నది పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పాదం మోపుతోంది.

## బౌరంపేట్ శ్రీ చైతన్య కళాశాల ఇంచార్జ్ బిమినేని శ్రీకాంత్‌పై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

### విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల వసూలు చేసి, కళాశాలకు చెల్లించకుండా,తన బ్యాంకు ఖాతాకు మళ్లించిన ఇన్చార్జి



**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** విద్యార్థినీ విద్యార్థుల నుండి వసూలు చేసిన ఫీజులను శ్రీ చైతన్య కళాశాలకు చెల్లించకుండా తన బ్యాంకు ఖాతకు మళ్ళించుకున్న ఇన్చార్జి. సర్టిఫికెట్ల కోసం కళాశాలకు వెళ్లడంతో ఫీజులు బకాయిఉన్నాయని విద్యార్థులకు తెలిపిన కళాశాల యాజమాన్యం. మేము ఫీజులు మొత్తం చెల్లించామని తెలిపిన దాదాపు 40 మంది విద్యార్థులు. దీంతో విచారణ జరిపి ఇన్చార్జి ఆ డబ్బులు వాడుకున్నట్లు తేల్చిన కళాశాల యాజమాన్యంవిద్యార్థిని విద్యార్థులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు పంపిన దుండిగల్ పోలీసులు

## భద్రత కిట్లను జాగ్రత్తగా వాడుకోవాలి: సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ కు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి ఎఎంహెఓ డాక్టర్ కవిత గారితో కలిసి ఈరోజు భద్రత కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు.ప్రభుత్వం అందజేస్తున్న ఈ కిట్లను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. వర్షాకాలంలో కార్మికులకు ఈ కిట్లు ఎంతగానోఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, జిహెచ్ఎంసి సిబ్బంది జిలాని, మహిళా అధ్యక్షురాలు మంగ, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్,రత్న తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలు

**మేడ్చల్- జూలై 25:(నవభూమి ప్రతినిధి)-** మేడ్చల్ బస్సు డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలను అట్టహాసంగా నిర్వహించారు. జూన్ నెలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లకు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటనేన్స్ చేసిన మెకానిక్, శ్రామికలను డిపో మేనేజర్ ఎ.సుధాకర్ శాలువా, ప్రసంశా పత్రాలతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిపో మేనేజర్ ఎ సుధాకర్ అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు అసిస్టెంట్ ఇంజనీరు, వి.స్నేహలత డి.యం. ఆఫీస్ సూపరింటెడెంట్ పి.ఎస్.ఎన్ రావు,వెల్ఫేర్ బోర్డు మెంబెర్స్ కిషన్, భూంరెడ్డి డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టండి

- గేమ్ ఛేంజర్‌గా 'కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్'
- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో అపార అవకాశాలు
- 'తైవాన్' పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టి 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం కావాలని తైవాన్ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తైవాన్ టెక్స్ టైల్ ఫెడరేషన్(టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'స్వల్ప కాలంలోనే టెక్స్ టైల్ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగింది. రాష్ట్ర పారిశ్రామిక జీఎస్ వీఏ 2024-25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో టెక్స్ టైల్ రంగం కీలక పాత్ర పోషించింది. దేశంలోనే అత్యంత నాణ్యమైన పత్తి ఇక్కడే పండుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్(కేఎంటీపీ) గేమ్ ఛేంజర్ గా మారింది. ప్రపంచ పటంలో తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తోంది' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'కేఎంటీపీలో జిన్నింగ్, స్పిన్నింగ్, వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంటింగ్ అన్నీ ఒకే చోట పూర్తి చేసేలా అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశాం. టెక్స్ టైల్ దిగ్గజ కంపెనీలు యంగాన్, కైటెక్స్, గణేషా ఎకోస్ఫియర్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టాయి. రవాణా సౌకర్యాలపరంగా కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. హైదరాబాద్ %-% నాగ్‌పూర్ - విజయవాడ ఇండస్ట్రియల్ కారిడార్ కు అనుసంధానంగా ఉంటుంది. ఫంక్షనల్ టెక్స్ టైల్స్, ఎకో - డైయింగ్, టెక్స్ టైల్ రీసైక్లింగ్ తదితర అంశాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయి' అని చెప్పారు. 'అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. కస్టమైజ్డ్ ల్యాండ్ పార్సిల్స్, ప్లగ్ అండ్ ప్లే యూనిట్స్, నైపుణ్య మానవ వనరులు, సమర్థవంతమైన నాయకత్వం, స్థిరమైన ప్రభుత్వం, భౌగోళిక పరిస్థితులు పారిశ్రామికాభివృద్ధికి ఊతమిస్తున్నాయి. టెక్స్ టైల్స్, టెక్నికల్ టెక్స్ టైల్స్, ఎలక్ట్రానిక్స్ సిస్టం డిజైన్ అండ్ మానుఫ్యాక్చరింగ్(ఈఎస్ డీఎం), సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, ఇన్నోవేషన్ అండ్ ఆర్ అండ్ డీ తదితర రంగాల్లో తైవాన్ కంపెనీలకు తెలంగాణ అనుకూలంగా ఉంటుంది' అని పేర్కొన్నారు. తైవాన్ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తే 'తెలంగాణ %-% తైవాన్ మాన్యుఫాక్చరింగ్ జోన్', ప్రత్యేక టెక్స్ టైల్ క్లస్టర్ లను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి టీటీఎఫ్ తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, రాష్ట్ర టెక్స్ టైల్స్ డైరెక్టర్ ధరణి, టీటీఎఫ్ సెక్షన్ చీఫ్ ఆర్థర్ చియాంగ్, తైవాన్ కు చెందిన టైనాన్ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్, లీలీ గ్రూప్, ఆల్కేమీ తైవాన్ లిమిటెట్, సింగ్ యోంగ్ హెూ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్, ఫార్ ఈస్టర్న్ న్యూ సెంచరీ కార్పోరేషన్, లిటిల్ కింగ్ గ్లోబల్ కంపెనీ లిమిటెడ్, యూ బంగ్ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేల్స్‌గర్ల్ ముసుగులో దొంగతనాలకు పాల్పడుతున్న ఆరోరా

- నిందితురాలు సేల్స్‌గర్ల్స్ నుంచి
- 23 తులాలు బంగారం- 5 తులాల వెండి స్వాధీనం
- నిందితురాల వివరాలను విలేఖరుల సమావేశంలో వెల్లడించిన డిసిసి సురేష్ కూమార్






**కుత్బుల్లాపూర్ - జులై 25:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి ఆల్విన్ కాలనీ లో ఈ నెల 18 న ఒక ఇంట్లో జరిగిన దొంగతనం కేసునుఛేదించినపోలీసులు.విలాసాలకు అలవాటు పడి సేల్స్ గర్ల్ ముసుగులో దొంగతనాలకు పాల్పడుతున్న యువతిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసారు..ఈ నెల 18 న జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి ఆల్విన్ కాలనీ లో ఓ ఇంట్లో దొంగతనం జరిగిందని ఇంటి యజమాని పోలీసులకు పిర్యాదు చేసాడు..కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసిటివి ఫుటేజ్ ఆధారంగా అనుమానాస్పదమైన మహిళను గుర్తించారు..ఈమె ఫోటోను అన్ని స్టేషన్లకు పంపించారు.. ఈమె బోరబండ పి.యస్ పరిధిలో గతంలో 2 కేసుల్లో జైలుకు వెళ్లి 28.06.2025న బెయిల్‌పై విడుదల్కైన బేబీ అలియాస్ ఆరోహి(21) యువతి ని పాత నేరస్తురాలుగా గుర్తించారు.. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసుల విచారణలో సేల్స్ గర్ల్ ముసుగులో బేబీ అరోహి ఇంటింటికి తిరుగుతూ రెక్కీ నిర్వహిస్తూ ఇంటి యజమానులు తాళాలను షూ రాక్లు, బకెట్లు మరియు పూల మొక్కలు మరియు బాత్రూమ్‌లలో ఉంచుతున్నట్లు గ్రహించి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారించారు. ఇదే విధంగా ఫిర్యాదుదారుడి ఇల్లు తాళం వేసి ఉందని మరియు షూ రాక్‌పై హెల్మెట్ కింద ఉన్న తాళం తీసుకొని ప్రధాన తలుపు తెరిచి బెడ్ రూమ్‌లోకి వెళ్లి అల్మరా తెరిచి తుతూ తులాల బంగారు ఆభరణాలు 5 తులాల వెండి దొంగిలించినట్లు గ్రహించి పోలీసులు ఆమెను అరెస్టు చేసి 23 తులాల బంగారం,5 తులాల వెండి స్వాధీనం చేసుకున్నారు. ఆరోహి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు బాలనగర్ డి.సి.పి సురేష్ కుమార్ మీడియా సమావేశంలో వెల్లడించారు..

# మేడ్చల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం

**మేడ్చల్- జూలై 25:(నవభూమి ప్రతినిధి)-** హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వెళుతున్న బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఓ ఆర్ ఆర్ జంక్షన్ వద్ద గుండ్ల పోచంపల్లి, మేడ్చల్ బి ఆర్ ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఓ ఆర్ ఆర్ జంక్షన్ వద్దకు గుండ్ల పోచంపల్లి, మేడ్చల్ కు చెందిన బి ఆర్ ఎస్ నేతలు పెద్ద ఎత్తున చేరుకొని కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడ్చల్ లో రాజకీయ పరిస్థితులను కేటీఆర్ పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భాగ్యరెడ్డి, మేడ్చల్ మండల



బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, బేరి బాలరాజు అక్కిడి నవీన్ రెడ్డి మాజీ ఎంపీపీ జగన్ రెడ్డి, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆధ్యాత్మికంగా యాదగిరిగుట్ట, కీసరగుట్ట పుణ్యక్షేత్రాల వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని పొడిగించాలి : ఏనుగు సుదర్శన్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ఆధ్యాత్మిక కేంద్రం యాదగిరి గుట్ట  హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని ప్రముఖ శైవ క్షేత్రం కీసర రామలింగేశ్వర ఆలయం వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించే విధంగాకేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులను ఆమోదించేయాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ని పార్లమెంటులో కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి శుక్రవారం ఉదయం డిల్లీలో పార్లమెంటు సమావేశాలలో పాల్గొంటున్న మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ని కలిసి ఆయన ఇచ్చిన వినతిపత్రంలో తెలంగాణ ఆవిర్భావం తర్వాత యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వివిధ పుణ్య క్షేత్రాలకు భక్తుల సంఖ్య పెరుగుతుందని అదే విధంగా గొప్ప చారిత్రక ప్రాశస్త్యం కలిగి ఉన్న కీసర గుట్ట వరకు మెట్రో రైలు ను విస్తరించడం వల్ల ఆయా ప్రాంతాలకు ప్రయాణించే లక్షలాది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర మంత్రిగా ప్రస్తుతం పార్లమెంటు సభ్యులుకు తెలుసన్నారు.

## బీసి బిల్లును అగ్రనేతలకు ప్రజెంటేషన్: తెలంగాణ మంత్రుల బృందం








**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** డిల్లీ ఇందిరా భవన్ లో సిఎం రేవంత్ రెడ్డి  నేతృత్వంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, బీసీ బిల్లులు, ఆర్డినెన్స్ అమలుపై సమగ్ర నివేదికను కాంగ్రెస్ అగ్రనేతలకు సమర్పించే ప్రెజెంటేషన్ లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూనశ్రీశైలంగౌడ్పాల్గొననున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా ఆమోదించుకున్న బీసీ రిజర్వేషన్ల అమలు, శాస్త్రీయంగా నిర్వహించిన కుల గణన, బీసీ ఆర్డినేన్స్ వంటి అంశాలు కేంద్రానికి పంపిన సందర్భంగా వాటిని గౌరవనీయ రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రంపై దృష్టి సారించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహంతో కాంగ్రెస్ హైకమాండ్ లోతైన చర్చలు జర్పనున్నారు. పై చిత్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి  పొన్న ప్రభాకర్ గౌడ్, శ్రీ వాకిటి శ్రీహరి గార్లతో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బొమ్మ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీడీపీఓలకు నియామక పత్రాలు
# అందజేసిన మంత్రి సీతక్క

- తల్లిదండ్రుల సమక్షంలో సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు
- నూతన సీడీపీఓల్లో ఉత్సాహం... తల్లిదండ్రుల్లో ఆనందం
- నియామక కార్యక్రమంలో పండుగ వాతావరణం
- ఇందిరా గాంధీ జయంతి రోజున వేయి నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభిస్తాం
- అప్పటి లోపు వాటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు
- సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 25:** తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖలో నూతనంగా ఎంపికైన 23 మంది సీడీపీవోలకు నియామక పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టి జి పి ఎస్ సి) ద్వారా ఎంపికైన సీడీపీవోలు సచివాలయంలో మంత్రి చేతుల మీదుగా శుక్రవారం నాడు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పండుగ వాతావరణం నెలకొంది. నూతన సీడీపీఓలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టినందుకు మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖకు సీడీపీఓలు వెన్నెముకలుగా పని చేస్తారని పేర్కొన్నారు."మీరు పొందిన ఈ ఉద్యోగం ఒక సామాజిక బాధ్యత. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మద్దతుగా నిలిచే సేవా విభాగంలోకి అడుగుపెడుతున్నారన్న విషయాన్ని మీరెప్పటికీ మరిచిపోవద్దు" అని మంత్రి తెలిపారు. "వేల మంది పోటీ పడిన ఈ పరీక్షలో మీరు మాత్రమే ఉద్యోగాలు పొందరు. ఈ విజయానికి మీరు చూపిన అంకితభావం ప్రధాన కారణం. మీరు నిర్వర్తించే విధుల్లో ఇదే అంకిత భావాన్ని కొనసాగించాలి" అని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు సేవలందించే అదృష్టం మీకు దక్కిందన్నారు. అంగన్వాడీల్లో పోషకాహార లోపం తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ తో పాటు పాలు, గుడ్లను నిరంతరం సరఫరా  చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను ఆహ్లాద, ఆనంద కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. చిన్నారుల కోసం యూనిఫామ్స్ ను ఇవ్వడంతో పాటు 57 రకాల ఆటవస్తువులను అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేశామన్నారు. అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడం, లబ్ధిదారులకు అన్ని హక్కులు కల్పించడమే  ప్రధాన బాధ్యతగా సీడీపీఓలు పనిచేయాలన్నారు. కొత్తగా నియమితులైన అధికారులందరూ ఫీల్డ్ వర్క్‌ను ప్రాధాన్యంగా తీసుకుని, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. కార్యాలయాలకు పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వెళ్లాలని, ఏ విధమైన రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా స్వేచ్ఛగా పనిచేయాలని సూచించారు మంత్రి సీతక్క.

**సీడీపీఓల్లో ఉత్సాహం... తల్లిదండ్రుల్లో ఆనందం**

మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న సీడీపీఓలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ప్రజా ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఉద్యోగ నియామక చర్యల వల్లే ఈ అవకాశాన్ని పొందగలిగాం" అంటూ ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తమ పిల్లలు ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు చేపడుతున్న దృష్ట్యా పలువురు తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. కూతుళ్లను ప్రభుత్వ ఉన్నతోద్యోగులుగా చూడాలన్న తమ కల నెరవేరిందని, ఇటువంటి ప్రజా ప్రభుత్వం పదికాలాల పాటు కొనసాగాలి అంటు ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. అంతకు ముందు మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జీ సృజన తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో అంగన్వాడీ సేవల పని తీరు మెరుగుదల, పోషకాహార లోప నివారణ కోసం వంద రోజుల యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాల స్థానంలో ఈ ఏడాది వేయి నూతన అంగన్వాడీ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. దేశంలో అంగన్వాడి సేవలను ప్రవేశపెట్టిన ఇందిరా గాంధీ జయంతి రోజైన నవంబర్ 19న నూతన అంగన్వాడి భవనాలను ప్రారంభిస్తామన్నారు. అప్పటి లోపు ఈ ఏడాది నిర్దేశించుకున్న వేయి అంగన్వాడీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు.

సీఎం ఆలోచనలకు అనుగుణంగా అంగన్వాడి కేంద్రాలను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దే విధంగా పనిచేయాలని సూచించారు. వర్షాకాలం తో వచ్చే సీజనల్ సమస్యల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షంలో నానడం వల్ల అంగన్వాడి భవనాలలో పెచ్చులు ఊడే ప్రమాదం ఉందని, అటువంటి భవనాలను గుర్తించి తక్షణం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేని చోట ప్రైవేట్ భవనాల్లోకి అంగన్వాడీ కేంద్రాలను మార్చాలని సూచించారు. రాత్రి వేళల్లో తేళ్ళు, జె ర్రీలు వంటి విష పురుగులు అంగన్వాడి కేంద్రాల్లోకి వచ్చే ప్రమాదముందని, ఉదయం సిబ్బంది రాగానే పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది సిబ్బంది నిర్లక్షం వల్ల కొన్నిచోట్ల చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని...విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు అంగన్వాడి కేంద్రాలను విధిగా సందర్శించాలని, అంగన్వాడీల్లో హాజరు శాతాన్ని పెంచే చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఫీడింగ్, టీచింగ్, అటెండెన్స్ మీద యంత్రాంగమంతా సృష్టి సారించాలని కోరుకున్నారు.



## ప్రభుత్వం భూములో అక్రమ అనుమతులు రద్దు చేయండి: ఆకుల సతీష్ టీమ్

### రెండు పర్మిషన్ ఇచ్చింది: కమిషనర్ షాబేర్ అలి పర్మిషన్ ఇప్పించింది.అమ్మింది మేయర్ భర్త ?



**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ గ్రామంలో సర్వేనెంబర్ 274 నందు ఆనుమంతుడు తీసుకొని సర్వే నెంబర్ 233/15 ప్రభుత్వ భూముల్లో2 విల్లాస్ నిర్మాణం పై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి కాపాడాలని అడిషనల్ కమిషనర్ ఎమ్మార్వో కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కితెలియజేయడం జరిగింది. అదేవిధంగా బాచుపల్లి సర్వేనెంబర్ 495లో సామాజిక భవనం 15 గుంటలలో బిల్డింగ్ కాంపౌండ్ వాల్ తో అండగా దాన్ని ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమించుకొని వాడకంపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రజా అవసరాలకి ప్రభుత్వ భూమి బిల్డింగును వినియోగించాలని ఫిర్యాదు చేయడం జరిగిందిఈ రెండు పర్మిషన్లు కూడా ప్రస్తుతం నిజాంపేట్ కమిషనర్ సాబీర్ అలీ ఇచ్చినవే.. ఒకసారి వారి వివరణ తీసుకోండిఈ పర్మిషన్ ఇప్పించిందిల్యాండ్ అమ్మింది మేయర్ భర్త అని తెలిసింది

## శంబీపూర్లో తాగి మత్తులో డ్రైవర్ కారు గోడ ఎక్కించి హల్చల్ - డ్రైవర్ పరారీ



**కుత్బుల్లాపూర్ - జూలై 25:(నవభూమి ప్రతినిధి)** ఈ రోజుఉదయం రెండు గంటల సమయంలో ఒక టాటా కారు బిఎన్ఓ TS08HS1239 డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా భయభ్రాంతులకు గురి చేసే విధంగా నడుపుతూ మహేశ్వరం లోని ఒక ఇంటి గోడకి గుద్దుకున్నాడు తర్వాత డ్రైవరు అక్కడి నుంచి పారిపోయ్యాడు డ్రైవరు మద్యం సేవించి కారు నడిపినట్లు తెలుస్తుంది. ఈ విషయంలో దుండిగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. విచారణ చెప్పడం జరుగుతుందన్నారు

## సబిల్ హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు

**మెదక్ జూలై 25:(నవభూమి ప్రతినిధి)** ప్రేమపేరుతో దగ్గరై... యువతిని బ్లాక్‌మెయిల్ చేసిన ఓ యువకుడిని దారుణంగా హత్యచేశారు. హైదరాబాద్ బేగంపేటకు చెందిన సబిల్ హత్య కేసును మెదక్ జిల్లా పోలీసులు ఛేదించారు. ఇవాళ(గురువారం, జులై24) ఈకేసుకి సంబంధించిన వివరాలను మీడియాకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ వెల్లడించారు. శివ్వంపేట మండలం మగ్ధంపూర్‌లో ఈనెల(జులై) 21వ తేదీన సాబిల్ హత్య జరిగింది. బోరబండలో ఓ గ్యారేజీలో పనిచేస్తున్నాడు సబిల్. తాను పని చేసే గ్యారేజీ ఓనర్ కూతురుని ప్రేమించాడు సబిల్. ఫొటోలు చూపించి తనను పెళ్లి చేసుకోవాలని యువతి కుటుంబాన్ని బ్లాక్ మెయిల్ చేశాడు సబిల్. పెళ్లి చేయకపోతే ఫొటోలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని బెదిరింపులకి దిగాడు సబిల్. మాట్లాడుదామని చెప్పి సబిల్‌ను మగ్ధంపూర్‌కు యువతి బంధువులు అప్సర్, సంతోష్ తీసుకువచ్చారు. ఫొటోలు ఫోన్‌లో నుంచి డిలీట్ చేయాలని సబిల్‌ని యువతి బంధువులు అప్సర్, సంతోష్ కోరగా.. అందుకు నిరాకరించాడు సబిల్. దాంతో సబిల్‌ను హత్య చేశారు యువతి బంధువులు అప్సర్, సంతోష్. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు.

# ఏసీబీ వలకు చిక్కిన రాజేంద్రనగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్

- **రూ.2 లక్షల లంచాన్ని తీసుకున్న సమయంలో అదుపులోకి తీసుకున్న అధికారులు**

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, జూలై 25:** రాజేంద్రనగర్ మున్సిపాలిటీ (సర్కిల్-11), జీహెచ్ఎంసీకి చెందిన డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ రూ.5 లక్షల లంచం కోరిన నేపథ్యంలో ఏసీబీ చేతికి చిక్కాడు. ఏసీబీ సిటీ రేంజ్ 1 యూనిట్ అధికారుల ద్వారా, శుక్రవారం ఆయన రూ.2 లక్షల లంచాన్ని తీసుకున్న సమయంలో అదుపులోకి తీసుకున్నారు. ఒక హోటల్ యజమానితో తన హోటల్‌పై చేపట్టిన తనిఖీలో బయటపడిన రంధ్రాలను గోప్యంగా ఉంచేందుకు, ఆ హోటల్‌ను సీజ్ చేయకుండా, దాని నిర్వహణకు అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ లంచం డిమాండ్ చేసినట్టు ఏసీబీ తెలిపింది. ఇలా అధికారిక హోదాలో ఉన్నప్పటికీ రవికుమార్ తన విధిని దుర్వినియోగం చేసినట్లు అధికారులు తెలిపారు.



లంచం డబ్బు ఆయన వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. కెమికల్ టెస్ట్‌లో ఆయన రెండు చేతి వేళ్లపై పాజిటివ్ అని నిర్ధారణ అయింది. ప్రస్తుతం రవి కుమార్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ప్రజలెవరైనా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి లంచం డిమాండ్‌కు గురైతే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేయాలి. అంతేగాక, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చు అన్నారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ హామీ ఇచ్చింది.

## బృహస్పతి టెక్నాలజీస్ ఉద్యోగుల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహణ

**హైదరాబాద్, జూలై 25, ( నవభూమి ):** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఏఐ సర్వేయిలెన్స్, ఐటీ సొల్యూషన్స్ రంగంలోని ప్రముఖ సంస్థ బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ ఇంటర్నేషనల్ సెల్ఫ్‌కేర్ డేను పురస్కరించుకుని, సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంప్‌ను నిర్వహించింది. ఆఫీస్ సమయాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల నుండి సుమారు 100 మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ హెల్త్ క్యాంప్ ప్రధానంగా నివారక ఆరోగ్య సంరక్షణ మరియు తక్కువ కదలిక, ఎక్కువ స్క్రీన్‌తో కూడిన ఉద్యోగాల్లో ఎక్కువగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై ముందస్తు పరీక్షలను కేంద్రీకరించింది. ఈ సందర్భంగా ఉద్యోగులకు అనేక వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి ు కళ్ల పరీక్షలు (దృష్టి, కలర్ బ్లైండ్‌నెస్ (స్క్రీనింగ్, రెఫ్రాక్షన్), గుండె ధ్వనిపై ఈసీజీలు, బిపి మరియు బ్లడ్ షుగర్ లెవల్స్, బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ), మరియు డెంటల్ చెకప్‌లు. అలాగే, జనరల్ ఫిజిషియన్లతో ఒకటికి ఒకరు సంప్రదింపుల అవకాశాన్ని కూడా కల్పించారు, తద్వారా ఉద్యోగులకు వ్యక్తిగత ఆరోగ్య మార్గదర్శనం అందించబడింది.

బృహస్పతి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజశేఖర్ పాపోలు మాట్లాడుతూ,



"ఆరోగ్యవంతమైన ఉద్యోగులే ఆరోగ్యవంతమైన సంస్థల్ని నిర్మిస్తారు. ఉద్యోగుల శ్రేయస్సును ప్రోత్సహించే ఈ హెల్త్ క్యాంప్ మా దృఢమైన కృషిలో భాగంగా భాగం," అని తెలిపారు. ఈ వెల్‌నెస్ ఇనిషియేటివ్‌కు ఉద్యోగుల నుండి మంచి స్పందన లభించగా, సంస్థ కార్యాలయ వాతావరణాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలనే బృహస్పతి టెక్నాలజీస్ సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఆరోగ్య క్యాంప్‌లను సంస్థ తన అంతర్గత కార్యక్రమాల షెడ్యూల్‌లో భాగంగా మళ్లీ మళ్లీ నిర్వహించనుంది.

# పంటల వివరాల నమోదులో డాటా వినియోగానికి యూనివర్సిటీ ప్రతిపాదనలు

- **రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేసేందుకు ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమీక్ష**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 25 :** సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందని, కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజానం మరియు ఇతర వసతులను ఉపయోగించి ఆగస్టు, సెప్టెంబర్ మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజానాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించారు.

ఇంతకుముందు వివిధ సాంకేతిక సంస్థలతో జరిపిన సంప్రదింపులకు కొనసాగింపుగా జరిగిన ఈ సమావేశంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము ఇంతకుముందు ఆధారంగా స్విట్జర్లాండ్ సంస్థ





భాగస్వామ్యంతో కలిసి చేసిన ప్రయోగాలను మరియు ఆ సాంకేతికత ఆధారంగా వానాకాలంలో పంటల నమోదులో వివిధ రాష్ట్రాలలో సాధించిన ఖచ్చితత్వాన్ని మంత్రివర్యులకు తెలియజేశారు. అంతేకాకుండా వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఈ పంటకాలం నుంచే ప్రయోగాలు చేపట్టాలని ఉపకులపతికి మంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మనకు అందుతున్న వివరాలను బట్టి శాటిలైట్ టెక్నాలజీ ద్వారా లభించే సమాచారం కంటే కూడా సెన్సార్ల ద్వారా అందే సమాచారం ద్వారా చీడపీడల నివారణ సమర్థవంతంగా నిర్వహించవచ్చని యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గౌరవ మంత్రివర్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డా. సమీరేందు మోహంతి మరియు శాస్త్రవేత్త డా. టి.ఎల్ నీలిమ, పరిశోధన సంచాలకులు డా. యం బలరాం, డిజిటల్ అగ్రికల్చర్ సెంటర్ డైరెక్టర్ డా. బి. బాలాజీ నాయక్ పాల్గొన్నారు

# విద్యార్థులకు బస్సుసౌకర్యం కల్పించాలి

### మేడ్చల్ బస్ డిపో అధికారులకు ఎస్ఎఫ్ఐ వినతి



**మేడ్చల్- జూలై 25, ( నవభూమి ):** ఫోటోలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని మేడ్చల్ బస్ డిపో సిఐ రామారావుకు ఎస్ఎఫ్ఐ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ మేడ్చల్ టౌన్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంటర్ కళాశాలలకు వెళ్లేందుకు సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారురవాణా సమస్యల కారణంగా విద్యార్థులు తరచూ తరగతులు మిస్ అవుతుండటం వల్ల వారి అకడమిక్ ప్రగతిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు., గ్రిమాపూర్, రాయలాపూర్, నాగులూరు వంటి గ్రామాల నుండి పాలిటెక్నిక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేదని, విద్యార్థులు ఆటోలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులపై ఆర్థికంగా భారం పడుతుందని. దీనితోపాటు, మేడ్చల్ పరిసర గ్రామాల నుండి వచ్చే బస్సులు లేటుగా రావడం వల్ల విద్యార్థులు కాలేజీకి ఆలస్యంగా వెళ్లాల్సి వస్తుందని, సాయంత్రం తిరిగి వెళ్లే బస్సులు ముందుగానే వెళ్లిపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనిపేర్కొన్నారు.గ్రిమాపూర్, రాయలాపూర్, నాగులూరు రూట్లలో ఆగిపోయిన బస్సుల సేవలను మళ్లీ ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బు, మండల కార్యదర్శి కిరణ్, మేడ్చల్ ప్రాంత విద్యార్థులు పాల్గొన్నారు

# వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 25:** చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఐటి, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వార్లను కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, తూడి ప్రవీణ్, మిరియాల రాఘవరావు, టి.సుభాష్, ఉరిటి వెంకట్రావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాల కొరత

- అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణం
- విద్యా నిపుణుల అభిప్రాయాలు

**హైదరాబాద్, జూలై 25, ( నవభూమి ):** జాతీయ విద్యా విధానం లక్ష్యంగా పెట్టుకున్న ఉన్నత విద్య అంతర్జాతీయీకరణ ప్రణాళికలు ఇప్పటికీ చాలా అవరోధాలకు లోనవుతున్నాయి. 161 సంస్థలపై నిర్వహించిన అధ్యయనంలో తేలిందేమంటే భారత విద్యార్థులు విదేశీ విద్యపై ఆసక్తిగా ఉన్నా, విదేశీ విద్యార్థులు భారత దేశ విద్యాసంస్థలపై ఆశక్తి చూపడం లేదు.

పరిశ్రమలతో బలమైన అనుసంధానం అవసరం

హైదరాబాదు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ప్రొ. జేబీ రావు తెలిపారు: "అంతర్జాతీయ గుర్తింపు పొందాలంటే, భారత విద్యాసంస్థలు పరిశ్రమలతో బలమైన సంబంధాలను ఏర్పరచుకోవాలి. విద్యార్థుల నైపుణ్యాలను పెంచాలి. ఈ విధానాన్ని మానసికంగా స్వీకరించకపోతే, ప్రపంచ స్థాయిలో మన స్థానం సాధ్యం కాదు."

ప్రముఖ విద్యావేత్త డా. లయన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి స్పష్టంగా చెప్పారు:

"నేటి విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ ప్రావీణ్యం, డిజిటల్ నైపుణ్యాలు అనివార్యమైనవిగా మారాయి. ఇవి ఇక సెలక్షన్ ఎంపికలు కాదు ు జీవితంలో బతికేందుకు, విజయవంతంగా ముందుకు సాగేందుకు ఇవి తప్పనిసరి."

తెలంగాణ ప్రభుత్వం "రెమీడియల్ ఎడ్యుకేషన్ పాలసీ" పై ఆలోచనలో

తమిళనాడు రాష్ట్రం అమలు చేస్తున్న విధానాన్ని అనుసరిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యలో నైపుణ్యాభివృద్ధికి, విలువల బోధనకు, మరియు కమ్యూనికేషన్ సామర్థ్యాల అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తయారుచేస్తోంది.

**ఈ పాలసీ ముఖ్య ఉద్దేశాలు:**

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించటం

మౌలిక విలువలు, నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలను బోధించటం

విద్యార్థుల్లో ఆత్మగౌరవాన్ని పెంచటం

విద్యాసంస్థల్లో ప్రధాన లోపాలు

41% సంస్థల వద్ద అంతర్జాతీయ భాగస్వామ్యం లేదు

38% సంస్థలు మౌలిక వసతుల లోపంతో బాధపడుతున్నాయి

83% సంస్థలు అంతర్జాతీయ విద్యార్థుల అవసరాలను తీర్చే స్థాయిలో లేవు

నిపుణుల గళాలు:

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చెప్పారు:

"మన వేదాలు, ఆయుర్వేదం వంటి భారతీయ జ్ఞాన సంపదను కాపాడుకోవాలి. మన విద్య వ్యవస్థలో శాస్త్రం, కళ, సృజనాత్మకతలు సమన్వయంగా ఉండాలి."

కోమటి రెడ్డి మంజులారాణి, డైరెక్టర్ – లోటస్ ల్యాప్ పాఠశాలలు పేర్కొన్నారు:

"ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయాలంటే, మౌలికంగా పాఠ్యాంశాలనే పరిశీలించి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉంది

యుగంలో స్కూళ్లు కానీ B.Ed కోర్సు ఇంకా 1990లలోనే!

డిజిటల్ పాఠశాలలు వేగంగా అభివృద్ధి చెందుతున్నా, టీచర్ ట్రైనింగ్ కోర్సులు (ఇంకా పాత తీరులోనే ఉన్నాయని నిపుణులు పేర్కొన్నారు.

ప్రతిమా సిన్హా గారు (సీనియర్ అకాడెమిషియన్) చెప్పారు:



"నేటి విద్యార్థులు టెక్-సావీ, గ్లోబల్‌గా ఎక్స్‌పోజ్డ్. కానీ, ఉపాధ్యాయుల శిక్షణలో మౌలిక మార్పులు కావాలి.

**ఏఐ, డిజిటల్ పెడగాజీ, ఆన్‌లైన్ బోధనా విధానాల్లో టీచర్లను శిక్షణ ఇవ్వాలి."**

**డా. లయన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి విజ్ఞప్తి:**

"భారతదేశం నిజంగా అంతర్జాతీయ విద్యా కేంద్రంగా ఎదగాలంటే, పరిశ్రమలతో భాగస్వామ్యం, ప్రాయోగిక నైపుణ్యాల బోధన, మరియు ఉపాధ్యాయుల శిక్షణలో ఆధునికత అత్యవసరం. మౌలిక విధానాల పునఃపరిశీలన, పాఠ్యాంశాల అప్‌డేట్, మరియు విద్యా విధానాల్లో అసలైన మార్పులు తెచ్చేలా కేంద్ర విద్యా శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. అది జరిగితే అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడమే కాక, మన విద్యార్థులకు ఉత్తమ ఉద్యోగ అవకాశాలు కూడా లభించగలవు."

# శ్రీ శ్రీ శ్రీపోచమ్మ తల్లికి బోనం

## బోనాల జాతరలో భక్తజనులు సంబురం

- బోనాల పండుగ సందర్భంగా ఘనంగా బోనాలు, పలారం బండి, తొట్టెల, ఘట్టాల ఊరేగింపులో పాలుగొన్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ఖైరతాబాద్ జూలై 25 (నవభూమి ప్రతినిధి)-** పటాన్చెరు పట్టణంలో బోనాల పండుగ సందర్భంగా పలు బోనాలు, పలారం బండి, తొట్టెల, ఘట్టాల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్ని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, బోనాల జాతరలో భక్తులు ఎంతో



సంబురంగా పాల్గొంటారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారు. ఈ పండుగ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగలలో ఒకటి. బోనాల జాతర, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాలలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఇది ఆషాఢ మాసంలో అమ్మవారికి భక్తి శ్రద్ధతో బోనాలు సమర్పించడం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను, తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక. భక్తులు తమ ఇళ్ళ నుండి వండిన ఆహారాన్ని (బోనం) ఒక కుండలో పెట్టుకుని, తలపై పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్తారు. ఈ ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, మరియు అమ్మవారి పాటలతో సందడి వాతావరణం నెలకొంటుంది అన్నారు.శ్రీ మహంకాళి యూత్ ప్రెసిడెంట్ కొరివి సాయి చందు ముదిరాజ్ అధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వీణ ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ శ్రీ మాదిరి ప్రిథ్వీరాజ్, ఎం డి ఆర్ పౌండేషన్ ముఖ్య కార్యదర్శి మధు, కె. సుజాత, ఆదిత్య, ఆశిష్ గౌడ్, నాగసాని నరేష్ ముదిరాజ్, కె. రాజు, వినోద్ కుమార్ ముదిరాజ్, చిట్ల. శివ కుమార్ ముదిరాజ్ పి ఆర్ %ఁ% మీడియా కన్సల్టెంట్, కుందన్, కార్తీక్, ముకేష్ ఇతరులు ఊరేగింపులో పాలుగొన్నారు.

# సీపీఐ 'పట్నం' మండల కార్యదర్శిగా కావలి సురేష్

**మండల 11వ మహాసభల్లో కార్యవర్గం ఎన్నిక**

**కమిటీ సహాయ కార్యదర్శులుగా జంగిలి ప్రవీణ్, శివరాల సూర్యం**

**ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం: కావలి సురేష్**





**ఇబ్రహీంపట్నం, జులై 25 (నవభూమి ప్రతినిధి):** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఇబ్రహీంపట్నం మండల నూతన కార్యదర్శిగా కావలి సురేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. స్థానిక ఎన్ఆర్ గార్డెన్ లో సీపీఐ పార్టీ 11వ మండల మహాసభలు నిర్వహించారు. ఈ మేరకు పార్టీ నూతన మండల కమిటీ ఎన్నికలో మండల కార్యదర్శిగా కావలి సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సహాయకార్యదర్శులుగా జంగిలి ప్రవీణ్, శివరాల సూర్యంతో పాటు కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న మండల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సీపీఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉన్నదని, కమ్యూనిస్ట్ లు నిరంతరం పేద ప్రజల కోసం అహర్నిశలు పోరాడతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం కమ్యూనిస్ట్ లు చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ఎన్నో భూ పోరాటాలు చేసి నిరుపేదలకు భూములను, ఇంటి పట్టాలను పంచిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సీపీఐ పార్టీ పోరాటం మరువలేనిదని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో పొత్తు ఉన్న ప్రజల కోసం పోరాటంలో రాజీ లేదని అన్నారు. పేద ప్రజలకు ఎ కష్టం వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టులే అని చెప్పారు. పేదరిక నిర్మూలనకు, పేద వారికి భూమి, ఇంటి స్థలం కోసం సీపీఐ పార్టీ తరపున శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. రాబోయే సంస్థగథఎన్నికల్లో సిపిఐ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు కావలి నర్సింహా, ఏఐటీయూసీ నాయకులు ఒరిగంటి యాదయ్య, సీపీఐ నాయకులు నిలమ్మ, శివరాల లక్ష్మయ్య పాల్గొన్నారు

# పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్: నవభూమి ప్రతినిధి, జూలై 25:** పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పింఛన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. పెన్షన్లు అందించడం సామాజిక బాధ్యతని మంత్రి ఉద్ఘాటించారు. చేయూత పెన్షన్ల పంపిణీపై ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క ఇవాళ(గురువారం జులై24) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూకి సెర్ప్ సీఈవో దివ్య, దేవరాజన్, డైరెక్టర్ గోపీ, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు మంత్రి సీతక్క. 15 సంవత్సరాల వయస్సు నుంచే మహిళా సంఘాల్లో సభ్యులుగా అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగుపడుతుందని ఉద్ఘాటించారు.

# ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం

**■ మాల సంఘాల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా**







**కంటోన్మెంట్, నవభూమి జూలై 25:** నేషనల్ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో శుక్రవారం రిజర్వేషన్ శాతం పెంచాలని మరియు రోస్టర్ పాయింట్ ను సీరియల్ నెంబర్ 22 నుంచి 16కు మార్చాలి మరియు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం 18 శాతం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చెప్పింది దాని ప్రకారమే 18శాతం ఇవ్వాలని ద నేషనల్ అంబేద్కర్ సేన డిమాండ్ చేస్తుంది మాలల ఓట్లపై గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మాలలు విస్మరిస్తోంది మాల బాల ఉపకులాలకు రిజర్వేషన్ లేకుండా చేస్తుంది రోస్టర్ పాయింట్లు వల్ల విద్యా మరియు ఉద్యోగ ఇతర రంగాలలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది మరియు మాల ఎమ్మెల్యేలు అందరూ ఇట్టి విషయమై అసెంబ్లీలో ప్రశ్నించాలని అన్ని కుల సంఘాలు కోరుతున్నాయి. శీతాకాల అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రోస్టర్ పాయింట్లపై నిర్ణయం తీసుకోకపోతే అన్ని మాల సంఘాలు మరియు ప్రజా సంఘాలతో కూడుకొని అసెంబ్లీ ముట్టడిస్తామని చెప్పి ది నేషనల్ అంబేద్కర్ సేన హెచ్చరిస్తుంది ఈ కార్యక్రమంలో ద నేషనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షులు మన్నే శ్రీధర్ రావు మరియు రాష్ట్ర అధ్యక్షులు తాలూకా రాజేష్ గారు ఉపాధ్యక్షులు గోకుల్ కళ్యాణ్ శాస్త్రి ప్రవీణ్ కమల్ కుమార్ రాములు సయ్యద్ మన్నే శ్రీరంగా కర్ణం కిషన్ గారు ఆవుల సుధీర్ గారు మరియు ముఖ్య అతిథిగా రాజు వస్తాది గారు కాటారం వినయ్ కుమార్ పుణ్య భాను ప్రకాష్ మంచాల లింగస్వామి దాసరి విశాల్ నామ సైదులు కుంట సత్యనారాయణ కుంట శ్రీహరి దాసరి సత్యనారాయణ అంజలి దేవి గోపో%యబ% రమేష్ మరియు వివిధ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకార సభ

**■ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్రం నలుమూలల మున్నూరు కాపు బాంధవులు**





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 25:** మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో శుక్రవారం చలో వేములవాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి హైదరాబాదుకు చెందిన మున్నూరు కాపు బాంధవులు వేములవాడకు చేరుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. తర్వాత వేములవాడ తాటికొండ రాజయ్య ఫంక్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, గ్రామ స్థాయిలలోని సంఘ నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి తూము మనోజ్ కుమార్, యంజాల పద్మయ్య, బాష్టిశెట్టి నర్సింగ్ రావు, అజిత్ రావు, గున్నాల వినోద్, తూము వివేక్, ఆకుల బాలకృష్ణ, తెల్ల హరికృష్ణ, సప్పిడి వెంకటేష్, పోలీస్ శీను, తూము శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ...తూము మనోజ్ కుమార్‌ను కార్యదర్శిగా, యంజాల పద్మయ్యను కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మున్నూరు కాపు అభ్యున్నతికి పాటుపడాలని, ఈ సామాజిక వర్గాన్ని రాజకీయంగా పురోగతిపథంలో నడిపించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ విద్యా పాఠ్యపుస్తకాలలో... కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ. జయశంకర్ జీవితచరిత్ర

**■ జీవిత చరిత్రలు పాఠాలుగా చేర్చాలి**

**■ డా. కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి డిమాండ్**



**హైదరాబాద్, నవభూమి**-తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన మహనీయులు, నిస్వార్థ సేవకులు కొండా లక్ష్మణ్ బాపూజీ మరియు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ జీవిత చరిత్రలను తెలంగాణ విద్యా పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రముఖ విద్యావేత్త,ట్రస్మా జాతీయ సలహాదారు, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వీరి త్యాగాలు, ఉద్యమ పూర్వాపరాలు నేటి విద్యార్థులకు తెలియజేయడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడని, ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి నాయకుడని, నిజాయితీ, నిస్వార్థతకు నిదర్శనంగా నిలిచిన రాజకీయ వేత్త అని కొనియాడారు. ప్రొఫెసర్ కె. జయశంకర్ ఆర్థిక శాస్త్ర వేత్తగా తెలంగాణ వెనుకబాటుతనాన్ని శాస్త్రీయంగా ప్రపంచానికి వివరించిన మహామేధావి అని, విద్యార్థులలో ఉద్యమ చైతన్యం నింపిన మార్గదర్శకుడని, "తెలంగాణ మట్టి కాదు, మనసు" అనే నినాదంతో ఉద్యమానికి ప్రాణం పోసిన మానవతావాది అని ప్రశంసించారు. ఈ మహనీయుల జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో చేర్చడం ద్వారా విద్యార్థులకు తమ స్వస్థల చరిత్రపై అవగాహన పెరుగుతుందని, స్థానిక నాయకుల త్యాగాలు, సమర్పణ పట్ల గౌరవం కలుగుతుందని, ఇది దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడానికి తోడ్పడుతుందని డా. గోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం విద్యాశాఖ వెంటనే స్పందించి, ఈ ఇద్దరు తెలంగాణ యోధుల జీవిత చరిత్రలను ప్రాథమిక ప్రాథమికోన్నత స్థాయి పాఠ్యపుస్తకాల్లో, ముఖ్యంగా సామాజిక శాస్త్రాల్లో చేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. "వారిని పాఠ్యపుస్తకాల్లోకి తేవడం అంటే వారిని మన చరిత్రలో నిలిపే నిజమైన గౌరవం!" అని ఆయన పేర్కొన్నారు.